వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 20 ఆగస్టు 2023

## మారిషస్ ప్రభుత్వ పురస్కారానికి ఎమ్మెల్సీ ఎంపిక కావడంపై హర్షం



**సిద్దవటం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

విద్యా రంగానికి, వేలాది మంది విద్యార్థుల బంగారు భవితకు బాట వేసిన కడపలోని సాయిబాబా విద్యా సంస్థల ఛైర్మన్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి మారిషన్ ప్రభుత్వం అందించే పురస్కారానికి ఎంపిక కావడం పట్ల డ్రాయింగ్, క్రాఫ్ట్, పీఈటీ పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హాజీమలంగ్, కార్యదర్శి యోహాన్, కోశాధికారి బద్వేలు చిన్న వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. సిద్దవటంలో శుక్రవారం వారు మాట్లాడుతూ మారిషన్ ప్రభుత్వ విద్యావాఖ సహకారంతో ఇంటలిజెన్స్ మైండ్ ట్రస్ట్-2023కు ఎక్స్‌లెన్స్ ఇన్ స్కూల్ అవార్డును ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఆగస్టు 23వ తేదీన మారిషన్ సెక్రటేరియట్‌లో ఆదేశ అధ్యక్షుడు చేతుల మీదుగా పురస్కారాన్ని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అందుకున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని పురస్కారాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## ప్రతి ఇంట సంక్షేమ పథకాల పంట

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**పీలేరు, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట సంక్షేమ పథకాల పంట పండుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పద్మావతినగర్‌లో ఇంటింటికి వెళ్లి గడిచిన నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రభుత్వ ం సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారుల వివరాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దిక్కిందన్నారు. మళ్లీ ఒకసారి రాష్ట్రానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, రాకేష్‌రెడ్డి, జడ్పీటీసీ ఏటి రత్నశేఖర్‌రెడ్డి సర్పంచి లు హబీబ్‌బాషా జగన్‌మోహన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీలు చలపతి, హరిత, సచిన్ నాగరాజమ్మ బారేషా, షేక్‌షావలి, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ఎన్నికల్లో టిడిపి, వైసిపి మద్దతుదారులు గెలుపు

## శిబ్యాల టిడిపి మద్దతుదారుడు, గొర్లముదివీడు వైసిపి మద్దతుదారుడు గెలుపు

**రాయచోటి, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

రాయచోటి మండల శిబ్యాల గ్రామపంచాయతీలోని 12 వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో పసుపు జెండా ఎగిరింది. ఈ సందర్భంగా 12వ వార్డుకు టిడిపి మద్దతు దారుడుగా పోటీ చేసిన ఆసాది ఆదెయ్య 11 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు. వార్డులోని 309 ఓట్లకు గాను 252 పోలయ్యాయి.అందులో పురుషులు 130,స్త్రీలు 122 ఓట్లు పోలయ్యాయి.అందులో కౌంటింగ్ పూర్తి అయ్యేసరికి ఆసాది ఆదెయ్య కు 129 ఓట్లు రాగా,వైసిపి మద్దతుదారుడు పురం హరినాధ కు 118 ఓట్లు వచ్చాయి.అయితే ఎన్నికలు ప్రారంభమైనప్పుడు నుండి టిడిపి తరపున అభ్యర్థిని నామినేషన్ వేయించడంతో పాటు గ్రామంలోని 12 వ వార్డు పరిదిలో ఇంటింటికి తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలతో పాటు రాయచోటి నియోజకవర్గంతో పాటు శిబ్యాల గ్రామపంచాయతీలో జరుగుతున్న అరాచకాల గురించి,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడంతో పాటు టిడిపి మద్దతుదారుడు ఆసాది ఆదెయ్య విజయానికి మండల మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని టిడిపి నాయకులంతా సమిష్టిగా కృషి చేశారు.అలాగే గొర్లముదివేడు గ్రామపంచాయతీలోని మూడవ వార్డుకు జరిగిన ఎన్నికల్లో 242 ఓట్లుగాను 200 ఓట్లు పోలయ్యాయి. అందులో టిడిపి మద్దతుదారులు గులాబ్ జాన్ కు 82 ఓట్లు వచ్చాయి వైసిపి మద్దతుదారులు బాలనాగన్న గారి లక్ష్మీదేవికి 118 ఓట్లు వచ్చాయి.దీంతో వైసీపీ మద్దతుదారులు లక్ష్మీదేవి 36 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శిబ్యాలలో అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎన్.ఎం.డి. రఫీ, వీరబల్లి ఎస్ఐ రమేష్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.అలాగే గొర్లముదివేడులో రాయచోటి రూరల్ సీఐ తులసీరామ్, ఎస్సైలు నరసింహారెడ్డి, ఇనాయతుల్లాల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సిబ్యాల గ్రామంలోని 12వ వార్డు అభ్యర్థిగా ఆసాది ఆదెయ్య విజయం సాధించడంతో మండల మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ విజయ మోహన్ రాజు,పెమ్మడపల్లి సర్పంచ్ పల్లపు వాసు,మాజీ సర్పంచ్ బసయ్య,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జయరామరాజు,టిడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు, సిబ్యాల గ్రామ నాయకులు గంగిరెడ్డి, భాస్కర్, నరసింహులు, రంగారెడ్డి తదితర అన్ని ప్రాంతుల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాజుపాళెంలో టిడిపి బలపరిచిన అభ్యర్థి గెలుపు

**రాజుపాళెం, ఆగష్టు19, ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామపంచాయితి 9వ వార్డు ఉప ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి,టిడిపి బలపరిచిన అభ్యర్థి పెరుమాళ్ళ ఓబులేసు 42ఓట్ల మెజార్టితో గెలుపొందాడు. ఈవార్డులో 204 ఓట్లు ఉండగా 18 ఓట్లు మరణించినవారివి ఉండగా,ఒక ఓటు రెండమార్లు నమోదు కావటం వలన మిగిలిన 186 ఓట్లకు గాను 173 ఓట్లుపోలైనవి,వాటిలో 105 ఓట్లు గెలుపొందిన ఓబులేసుకు రాగా,ప్రత్యర్థి వైకాపా బలపరిచిన పెరుమాళ్ళ నాగయ్యకు 63 వచ్చాయి,ఒక ఓటు మూడవ అభ్యర్థి కరకల లలితకు వచ్చినది.4 ఓట్లు చెల్లనివి. వైసిపి టిడిపి పార్టీలు బలపరిచిన అభ్యర్థుల మధ్య పోటాపటిగా ఎన్నికలు సాగాయి.ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సవఘటనలు జరగకుండా పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు.ఏయస్‌పి ప్రేరణ్‌కుమార్ పోలింగ్ సమయంలో ఓట్ల లెక్కింపు సమయంలో రెండు దఫాలుగా ఎన్నికల సరళిని పరిశీలించారు.డియస్‌పి





రమణయ్య,సిఐ.సురేష్‌రెడ్డి,యస్ఐ రెడ్డిసురేష్‌లతో పాటు రాజుపాళెం యస్ఐ రాజగోపాల్ ఏయస్ఐ సుబ్బారెడ్డి, ఇంటలిజెన్సి,స్పెషల్ బ్రాంచ్ పోలీసు అధికారులు ఎన్నికలు ప్రారంభంనుండి ముగిసేవరకు పోలింగ్‌కేంద్రం వద్దనే బందో బస్తు నిర్వహించారు. యంపిడిఓ సయ్యదున్నీసా, ఇఓపిఆర్‌డి షాకీర్‌ఆలీకాన్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి గెలుపొందిన ఓబులేసు కు డిక్లరేషన్ సర్టిపికెట్ అందించారు.తాసిల్దార్ ఇందిరరాణి విఆర్‌ఓ క్రిష్ణమూర్తి, పంచాయితీ కార్యదర్శి విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**లక్కిరెడ్డిపల్లె 2వ వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో షేక్**


నియామకపు పత్రాన్ని అందుకుంటున్న షేక్ మాబున్నిస

**మాబున్నిస విజయం**

**లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

లక్కిరెడ్డిపల్లె సర్పంచ్ పరిధిలోని రెండో వార్డుకు జరిగిన ఉప ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి అయిన సయ్యద్ ముక్తార్ అహ్మద్ పై 64 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారి చక్రే నాయక్ తెలిపారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉప ఎన్నికలల్లో మొత్తం 310 కాగా, అందులో 134 ఓట్లు మహిళలు, 108 ఓట్లు పురుషులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో వైయస్సార్సిపి అభ్యర్థి మాబున్నిసా టిడిపి అభ్యర్థి సయ్యద్ ముక్తార్ అహ్మద్ పై 49 ఓట్ల భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేసింది. తన విజయానికి కృషిచేసిన అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు , రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డెయ్య, జెడ్పిటిసి రమాదేవి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డిలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు చాన్ బాషా, కాజా, గౌస్, జాకీర్, అబ్దుల్ నబీ, సాహెబ్, బాబ్జాన్, వార్డు మెంబర్లు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మూడు వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

**మదనపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

మదనపల్లె రూరల్ మండలంలోని మూడు గ్రామ పంచాయితీ పరిధిల్లో జరిగిన వార్డు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, ఎండిఓ భానుప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పొన్నూటిపాలెం గ్రామ పంచాయితీలో నాలగవ వార్డుకు సంబంధించి ఓసి జనరల్ పి.లక్ష్మిన్న, పెంచుపాడు రెండవ వార్డు ఎస్‌సి మహిళ జి.లక్ష్మిదేవి, కోటవారిపల్లె ఒకటవ వార్డు ఓసి జనరల్ ఏ.అమర్‌నాథ్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.

### ఐదు వార్డు మెంబర్లు ఏకగ్రీవం

**రామసముద్రం, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

మండలంలోని మొత్తం ఐదు పంచాయితీ వార్డు మెంబర్లు ఏక్రగీవం అయ్యాయి. మండల కేంద్రంలోని 11వ వార్డుకు శీరీష, ఎలవానెల్లూరు పంచాయతలోని గజ్జిగంగణపల్లె 2వ వార్డుకు రత్నమ్మ, నడింపల్లిలోని జంగాలపల్లె 4వ వార్డుకు పాపులమ్మ, రాగిమాకులపల్లె 1వ వార్డుకు రాకేష్, చొక్కానులపల్లె 2వ వార్డుకు

### సిద్దవటం మండలంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల

**సిద్దవటం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ఉప్పరపల్లి, మాధవరం గ్రామ పంచాయతీలో జరిగిన వార్డు మెంబర్ల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు బలపరిచిన, పొట్ట లక్ష్మీలీల, భాగ్యలక్ష్మి విజయ ఢంకా మోగించారు. గ్రామ స్థాయి ఎన్నికల్లో అధికార పార్టీపై పూర్తి వ్యతిరేకత ప్రారంభమైందని ఈ ఎన్నికలే నిదర్శనమని రాజంపేట నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి బత్యాల చెంగలరాయుడు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీకి చెందిన వ్యక్తులను అధికార పార్టీ వారు ఎన్నో ఇబ్బందులు పెట్టారని పోలీసులు అరెస్టు చేశారని అరెస్టు చేయడం వల్ల ప్రజలు గమనించారని ఓటుతో సమాధానం చెప్పారని అధికార పార్టీపై ప్రజల్లో ఎంత వ్యతిరేకతో ఉందో ఈ గ్రామ స్థాయి ఎన్నికలే నిదర్శనమన్నారు. గడప గడపకు వైసీపీ ప్రభుత్వం అని పబ్లిసిటీ చేసుకున్నారు తప్ప ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారన్నారు. ఇకనైనా అక్రమ కేసులు, దౌర్జన్యాలు మానుకొని ప్రజలకు మీరు ఏమి వాగ్దానం ఇచ్చారో అవి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### వైభవంగా ప్రారంభమైన

## గండి శ్రావణ మాసోత్సవాలు

- వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పుష్పాలతో అలంకరణ
- మొదటి శనివారమే తరలివచ్చిన భక్తులు
- భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు




ప్రత్యేక పూల అలంకరణలో ఆంజనేయ స్వామి మూలవిరాట్
అంజన్న దర్శనం కోసం బార్లు తీరిన భక్తులు

**చక్రాయపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు ఆంజనేయస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూలఅలంకరణతో ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామి రాజ్య స్వాములు భక్తులు అలరించే విధంగా ఆంజనేయస్వామికి అలంకరణ చేశారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా భక్తులు రావడంతో దేవస్థాన అధికారులు భక్తులకు ఏర్పాట్లు చేశారు. దేవస్థాన సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి, ఛైర్మెన్ పినుబోలు రాఘవేంద్ర ప్రసాద్, దేవస్థాన సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఏర్పాట్లు చేశారు. గండిక్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ, సిఐ, పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏదేమైనప్పటికీ శ్రావణ మొదటి శనివారమే భారీ ఎత్తున భక్తులు రావడంతో గండిక్షేత్రం కిక్కిరిసిపోయింది.



## గడపకు గడపకు వెళ్ళి సంక్షేమ పథకాలను అందిస్తున్నాం

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా



**కడప, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జనరంజక పాలన జరుగుతోందని, ప్రతి గడప గడపకువెళ్లి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా 27/1వ డివిజన్ గౌస్ నగర్ సచివాలయం-2 లోని గౌస్ నగర్, రహమతీయ హాల్ వెనుక వీధుల వద్ద గల పలు ప్రాంతాలలో పర్యటించారు. స్థానిక 27/1 వ డివిజన్ గౌస్ నగర్ లో పలు ప్రాంతాలను సందర్శించారు. శనివారం స్థానిక 27/1 డివిజన్ కార్పొరేటర్ ఎస్. ఆరీఫ్, (షేక్ జహీర్, ఇంఛార్జి) ఆధ్వర్యంలో గౌస్ నగర్ సచివాలయం-2 పరిధిలోని గౌస్ నగర్ ప్రాంతంలోని అమీర్ హాల్ నుండి పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత రహమతీయ హాల్ వెనుక వీధి వద్ద నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. 104 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని లబ్ధిదారులు. ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ ఎస్. ఆరీఫ్, ( షేక్ జహీర్, ఇంఛార్జి) మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, త్యాగరాజు, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, దాసరి శివ, సుబాన్ బాషా, ఎన్ ఆర్ ఐ ఇలియాస్, హాజరత్ పీరాన్ మున్నా, పవర్ అల్తాఫ్, చాకలెట్ గౌస్, అహమ్మద్, సి.హెచ్. సునీల్ కుమార్, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, మూలే సరస్వతి, నారాయనమ్మ, మున్సిపల్ డి ఈ కరీముల్లా, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి ఎస్‌టిల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి


ఎస్‌సి ఎస్‌టి నియోజకవర్గ మానటరింగ్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఎస్‌సి ఎస్‌టి సంక్షేమం, సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం ఎస్‌సి ఎసిటి మానటరింగ్ కమిటీని ప్రత్యేకంగా నియమించిందని ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన రాజంపేట సబ్‌డివిజనల్ పోలీసు అధికారి విఎన్‌కె చైతన్యతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా ఎస్‌సి ఎస్‌టిల సమస్యల పరిష్కారానికి సమావేశం నిర్వహిస్తామన్నారు. నెలలోపు కమిటి దృష్టికి వచ్చిన సమస్యలను మరుసటి సమావేశం లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్‌సి ఎస్‌టిలకు సంబంధించి కేసులు, భూ సమస్యలు, ఇతర సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తహశిల్దారులు, పోలీసు అధికారులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. డిఎస్‌పి విఎన్‌కె చైతన్య మాట్లాడుతూ పోలీసుశాఖకు సంబంధించి ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసులు సత్వరం విచారించి న్యాయం చేస్తామన్నారు. సమావేశంలో తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డి, కమిటి సభ్యులు నాగసుబ్బయ్య, వెలగచర్ల గంగిరెడ్డి, ఇఓఆర్‌డి హరినాథ్‌రెడ్డి తదితరులు

## రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టడమే బాబు నైజం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు


విలేకరులతో మాట్లాడుతున్న కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వేకోడూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

40 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన నేత నారా చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టడమేనా? మీ నైతికత అని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిగట్టుకుని రాయలసీమ ప్రజలను ఒక పథకం ప్రకారం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఆయన అవివేకతనానికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోతిరెడ్డిపాడు, గాలేరు - నగరితో పాటు రాయలసీమలోని పలు ప్రాజెక్టులకు నీరు రైతులకు అందించిన గొప్ప నేత అని, అదే కోవలో తన కుమారుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులను దృష్టిలో ఉంచుకుని ప్రతిఒక్క ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ఎన్నో ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం చంద్రబాబునాయుడు అక్కడి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో ఢీకొనలేక ఓటుకు నోటు కేసులో బెంబేలెత్తి తెలంగాణ వదిలి ఆంధ్రప్రదేశ్‌కు పారిపోయి వచ్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడుది అని అన్నారు. కరువు, చంద్రబాబు ఇద్దరు అన్నదమ్ముల్లని ఆయన అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజలకు మంచి చేయడంలో రైతులను రాజులు చేయాలనే చక్కటి ఉద్దేశ్యం మా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే కొరముట్ల అన్నారు. ప్రాజెక్టులకు తాను ఏదో చేసినట్లు ప్రాజెక్టుల వద్దకు వెళ్లి సెల్ఫీలు తీసుకోవడం అక్కడ ప్రజలను రెచ్చగొట్టడం బాబుకు న్యాయమా అని కొరముట్ల విమర్శించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కిషోర్‌రెడ్డి, గునిశెట్టి ప్రశాంతి రమేష్, సుధాకర్‌రాజు, రమేష్, నాగేంద్ర, బిసిసెల్ మెంబరు బత్తల సుబ్రమణ్యం, శివారెడ్డి, రాజారెడ్డి, క్రిష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**సంబేపల్లిల, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

సంబేపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపనా ప్రజలతో మమేకమవుతూ.. ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ.. ప్రభుత్వ పథకాలును వివరించారు. అనంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోందని వైఎస్ ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం సంబేపల్లె మండలం సంబేపల్లె గ్రామంలో డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మి, జెడ్ పి టి సి గొర్ల కవిత, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వివి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, ఎంపిటిసి భద్రయ్య, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వంను ప్రారంభించారు. మండల కేంద్రమైన సంబేపల్లె, పాండురాజుల బండ, నామాలగుట్ట, పాత హరిజన వాడ, బొగ్గులవారిపల్లె, అంబేద్కర్ నగర్, ఇందిరానగర్, కేతిరెడ్డిగారి పల్లె, మాదంవాండ్లపల్లె లలోని ప్రతి గడపను శ్రీకాంత్ రెడ్డి సందర్శించి ,ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలుపై శ్రీకాంత్ రెడ్డి ఆరా తీశారు. బొగ్గుల వారి పల్లెకు సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి కేంద్రం సందర్శించారు. నామాల గుట్ట సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, అన్నారెడ్డి, వసంత శ్రీనివాసులు రెడ్డి, బిసి సెల్ విజయభాస్కర్, సర్పంచులు నాగరాజు యాదవ్, మోహన్, నూర్ అహమ్మద్ పాల్గొన్నారు.

## కొత్తపల్లి పంచాయతీలో ఓటింగ్ ప్రశాంతం

### 48 ఓట్లతో కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి విజయం




ఓటు హక్కు వినియోగంచుకుంటున్న ప్రజలు, ఎన్నికల్లో గెలిపొందినన కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

**ప్రొద్దుటూరు రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 13వ వార్డుకు ఎంతో ఉత్కంఠ గా జరిగిన ఎన్నికల్లో వైసిపి రెబల్ అభ్యర్థి కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కుమారుడు కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తన ప్రత్యర్థి పేరం బ్రహ్మానందరెడ్డి పై 48 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అలాగే తాళ్లమాపురం గ్రామ పరిధిలో జరిగిన వార్డు ఎన్నికలలో వైసీపీ బలపరచిన బడుగు శ్రావణి విజయం సాధించారు. శనివారంఉదయం 7 గంటల నుండి ఉత్కంఠ గా కొనసాగిన పోలింగ్ శాతం 80.3 గా నమోదయింది మొత్తం 1172 ఓట్లకు గాను 942 ఓట్లు పోలయ్యాయి అందులో కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి 479 ఓట్లు రాగా ప్రత్యర్థి బ్రహ్మానంద రెడ్డికి 431 ఓట్లు పోలయ్యాయి దీంతో కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి 48 ఓట్లతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు ఈ ఎన్నికల సరళి ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు లేకుండా ఏఎస్పీ ప్రేర్న కుమార్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

**మొదటి పోరు మొదటి విజయం కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి..**

కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని13వ వార్డులో వార్డు మెంబర్ గా తన అఖండ విజయానికి సహకరించిన ప్రజలకు తోటి కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు తాను మొదటిసారి వార్డు మెంబర్ గా పోటీ చేసి మొదటి విజయం సాధించినందుకు తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు.

## భక్తి శ్రద్ధలతో సీతారాముల కల్యాణం

కడప కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:



కడప నగరంలోని 12వ డివిజన్ ఫకీరుపల్లె నందు నూతనంగా ఏర్పాటైన సీతారాముల దేవాలయాన్ని ప్రారంభిం చడానికి ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు, 12వ డివిజన్ కార్పొరేటర్ సానపురెడ్డి శివకొండా రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఏర్పాటు చేసుకున్న సీతారా ముల దేవస్థానం దర్శనానికి రావడం సంతోషంగా ఉందన్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ సీతారాముల దేవాలయం ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ఎన్నో ఇబ్బందులు వచ్చినప్పటికీ ఆ దేవుడి దయ వల్ల దేవాలయాన్ని పూర్తి చేసుకో గలిగామన్నారు. దేవాలయం పూర్తి చేసుకున్న సందర్భంగా సీతారాముల కల్యా ణం ఏర్పాటు చేయడం ఇందులో గ్రామస్థులమందరం పాల్గొనడం సంతోషం గా ఉందన్నారు. మా దేవాలయానికి చేయూతనందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించారు.

## రైతు శ్రేయస్సు కోసమే రైతు భరోసా కేంద్రాలు

దువ్వూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:



రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిం దని మైదుకూరు శాసనసభ్యుడు ఎస్. రఘు రామిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో రూ.21లక్షలతో నూతనంగా నిర్మించిన ఆర్‌బీకేని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌బీకేలో ఎక్కడా లేవని ఏపీలో మాత్రమే సీఎం జగన్ రూపకల్పన చేశారన్నారు. రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ తరపున గ్రామ వ్యవసాయాధికారి ఉంటారని ఆయన సమంలో రైతులకు అన్ని సేవలు అందుతాయన్నారు. ఇప్పటికే ఆర్‌బీకేలలో రసాయనిక ఎరువులు ఉన్నా యని అక్కడి సిబ్బంది వ్యవసాయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు ఇస్తారన్నారు. ఈ పంట నమోదు, పంటల బీమా, పంట నష్టం జరిగినప్పుడు జాబితా తయారు చేయడం వంటివి గ్రామంలో అందే విధంగా ఉన్నాయన్నారు. ఆర్‌బీకేలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమ న్వయకర్త నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ రామయ్య, వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సీనియర్ ఫొటోగ్రాఫర్ సాగర్‌కు సత్కారం

కడప వైద్యవిభాగం, ఆగస్టు 19, ప్రభాతవార్త:



కడప నగరానికి చెందిన సీనియర్ ఫొటో గ్రాఫర్ సాగర్ స్టూడియో అధినేత ఎస్ఎండీ ఖాసీం సాగర్‌ను ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం శుభ సందర్భంగా జిల్లా పరిషత్ జిల్లా మాజీ వైస్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి వారి కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఖాసీం జిల్లా సమాచార శాఖ ఫొటోగ్రాఫర్‌గా సేవలందిం చారని మున్సిపల్ శాఖకు ఫొటో గ్రాఫర్‌గా సేవలందించిన ఖాసీం ఎంతో మంది కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ల మన్ననలు పొందిన అభినందనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కేటాయింపుపై స్పందించిన ఎమ్మెల్యే కొరముట్ల

ఓబులవారిపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగం పేట ఆర్ఆర్‌పై మంగంపేట దళితులకు గుట్టపైన మాకొద్దు ఇంటి స్థలాలు అనే శీర్షికన వార్తా పత్రికలో శనివారం ప్రచురి చితం కావడంతో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల పక్షాన ఉండి దళితులకు సురక్షిత ప్రాంతాల్లో ఇంటి స్థలాలు కేటాయించేలా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అందుకు చర్యలు చేపట్టి సురక్షిత ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిశోర్‌రెడ్డి, రమణారెడ్డి, సర్పంచ్ సుధాకర్, ఎంపీటీసీ హరిబాబు, ఏపీఎం డీసీ అధికారులు, స్థానిక కార్యకర్తలు, ఆర్ఎంపీ అధికారులు పాల్గొన్నారు.

## ఒంటిల్లులో ప్రపంచ దోమల దినోత్సవం

పీలేరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :



తలపుల పరిధిలోని ఒంటిల్లు గ్రామం లో శనివారం ప్రపంచ దోమల దినోత్స వంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ జీర్ణశయం తర పేగులలో మలేరియా పారసైట్ జీవిత చక్రం గుట్టువిప్పిన పరిశోధకుడు సర్‌రోనాల్డ్‌రాస్ ఫలింగానే నేడు ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకొంటా మని తెలిపారు. మలేరియా దోమకాటుతో ఒకరినుంచి ఒకరికి వ్యాపిస్తుందని దోమల నివారణ చర్యల్లో భాగంగా లార్వా నిర్మూళన, దోమ కాటునుంచి రక్షణ, వ్యాధుల నిర్ధారణ, సరైన చికిత్స వంటి ఉంటాయని చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులచే ప్రపంచ దోమల దినోత్సవంగా సందర్భంగా ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిటన్ అధికారి విద్యాసాగర్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య పర్యవేక్షకులు క్రిష్ణయ్య, పిహెచ్ఓ నాగముత్యం, వెంకటరత్నం, ధరణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

పీలేరు, ఆగస్టు 19 ప్రభాతవార్త :

పీలేరులోని పద్మావతి నగర్ డాక్టర్ ప్రసాద్ ఆసుపత్రి నందు ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పీలేరు లయన్స్‌క్లబ్ వారు తెలి పారు. ఉచిత కంటివైద్యశిబిరం ఉదయం 9గంటల నుంచి అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి వారి సహకారంతో నిర్వహించబడుతుందని తెలిపారు. అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వృద్ధుడు అదృశ్యంపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, ఆగస్టు 19 ప్రభాతవార్త :


వై.సూర్యనారాయణ (ఫైల్)

మదనపల్లె వన్‌టౌన్ పోలీసులు వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు చేశారు. సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. సత్య సాయిజిల్లా ఎన్‌బికుంట మండలం తూర్పు నడింపల్లె గ్రామం గౌనకపల్లెకు చెందిన వై.సూర్యనారాయణ (60) సొంత పనిపై మదనపల్లె నీరుగట్టుపల్లెలోని బంధువుల ఇంటికి వెళ్ళి అక్కడి నుంచి ఇంటికి పోకుండా తప్పిపోయాడు. తెలిసిన చోట వెతికినా ఆచూకి లభించలేదని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుతో అదృశ్యం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

మదనపల్లెక్రైం, ఆగస్టు 19 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం కొండామర్రిపల్లెకు చెందిన సయ్యద్ అహ్మద్ కుమారుడు షాబీర్)02) శుక్రవారం రాత్రి చిల్లర దుకాణం వద్ద రోడ్డు దాటు తుండగా ఆటో ఢీ కొంది. ఈ ప్రమాదంలో బాలున్ని నజిల్లా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సల కోసం తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ పరిస్థితి విషమంగా మారడంతో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వార్తకు స్పందన

## ఏపీ సాంఘిక సంక్షేమశాఖ పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తాం

ఓబులవారిపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలో ఉన్న సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల లో మెరుగైన వసతులు కల్పిస్తామని ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ సృష్టికర్త యువజన నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం ఆయన ఇటీవల వార్తా పత్రికలో సమస్యల సుడిగుండంలో సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల అనే శీర్షిక వార్తా కథన రూపం లో వెలువడడంతో ఆయన స్పందించి పాఠశాలలో ఉన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాత్‌రూం పాఠశాల ఆవరణలో ఉన్న అపరిశుభ్రత వంట గదిలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వీలైనంత త్వరలో మెరుగైన వసతులు కల్పించి పాఠశాలను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీధర్, నాయకులు బి.వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు సామాజిక బాధ్యత అవసరం

సీనియర్ సివిల్‌జడ్జి కరుణకుమార్

మదనపల్లెక్రైం, ఆగస్టు 19 ప్రభాతవార్త :



విద్యతో పాటు విద్యార్థులకు సామా జిక బాధ్యత అవసరమని సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ తెలిపారు. పట్టణం లోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో శని వారం విద్యార్థులకు సామాజిక బాధ్యతపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 14ఏళ్లలోపు పిల్లలు నిర్బంద విద్యాహక్కు చట్టం అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. విద్యార్థులు బోధనలు వినడమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు. అవసరమైన విషయాలు పక్కనపెట్టి చదువుపైనే దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి లోనూ ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, వారు ఎంచుకొన్న రంగంపై దృష్టి సారిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను మంచి, మర్యాద తో గౌరవించి చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమావేశంలో ప్రిన్సి పాల్ జూనియర్ సివిల్‌జడ్జి మంజులత, శ్రీజ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ప్రభుత్వం : ఎమ్మెల్యే నవాజ్‌బాషా

నిమ్మనపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :



ప్రజాసేవలో ఎల్లప్పుడు ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశా నికి ముఖ్య అతిధిగా హాజరై గడప గడపకు వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామ సచివాలయానికి రూ.20లక్షలు మంజూరు చేశా రని తెలిపారు. సర్పంచ్, ఎంపిటిసి సభ్యుల సమన్వయంతో ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కారంకు శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి నరసిం హులు, జడ్పిటిసి ప్రమీల రమణారెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, ఎంపిడిఓ శేషగిరిరావు, తహశీల్దార్ మంజుల, ఎంఈఓలు శంకరయ్య, పద్మా వతమ్మ, ఏఓ మురళీమోహన్, వైద్యాధికారి రమేష్‌బాబు, పశువైద్యాధికారి సురేష్, ఏఓ వసంతకుమార్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, ఏపి ఎం రజనీ, ఏపిఓ రమేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## ఆరోగ్యవరంలో సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంటు

21నుంచి ప్రారంభం - విన్నర్స్‌కు రూ.లక్ష బహుమతి

మదనపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :




పట్టణ సమీపంలోని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్‌లో ఈనెల 21నుండి సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలి పారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరోగ్యవరంలో డాక్టర్ కేటి జెసూడియన్, జిపి అలెగ్జాండర్ మెమోరియల్ సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంటు నిర్వహిస్తు న్నట్లు తెలి పారు. టోర్నమెంటులో రాష్ట్రంనుంచి కాకుండా కర్నాటక, కేరళ, తమిళ నాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి 16జట్లు పాల్గొంటాయన్నారు. 21నుంచి మ్యాచ్‌లు ప్రారంభమై 27న ఫైనల్ ఉంటుందన్నారు. అన్ని టీములకు నాకౌట్ జరుగు తుందన్నారు. 8మ్యాచులలో గెలిచిన జట్లుకు లీగ్‌మ్యాచ్‌లు ఉంటాయని, లీగ్ మ్యాచులో గెలిచిన టీమ్‌లకు సెమీస్ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఫైనల్ మ్యాచ్ ఉంటుందన్నారు. ఈమ్యాచ్‌లో విన్నర్స్‌కు రూ.లక్ష, రన్నర్స్‌కు రూ.50 వేలు, తృతీయ బహుమతి రూ.25వేలతో పాటు వ్యక్తిగత బహుమతులు ఉంటా యన్నారు. క్రీడాకారులకు సదుపాయాలు ఏఎంసి వారు కల్పిస్తారన్నారు.

## ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందజేత

మదనపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభం నుంచి పడి గాయాలకు గురైన బుస్సయ్య గారి ఆనందరెడ్డికి ప్రముఖ పారిశ్రామిక వేత్త దాసిరిపల్లె జయచంద్రారెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ములకలచెరువు మండలం మద్దినాయునిపల్లె గ్రామం మొరుసుకాపురెడ్డికి చెందిన ఆనందరెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్‌శాఖ తరపున కూలిపనులు చేస్తూ జీవనం పొందుతుంటాడు. ఈ నేపథ్యంలో విద్యుత్ స్థంభం ఎక్కి క్రాసారాలు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలు విరి గింది. వైద్య ఖర్చులకు గానూ ఆయన ఆర్థికసాయం అందజేశారు. కార్య క్రమం లో మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, సివి.రెడ్డి, జయచంద్రారెడ్డి, మార్కొరి ఆంజి నేయరెడ్డి, దాదం లోకనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఇళ్ళు కూల్చివేతపై న్యాయం చేయండి

మదనపల్లె, ఆగస్టు 19 ప్రభాతవార్త :



40ఏళ్ళుగా నివాసం ఉంటున్న ఇంటిని కొందరు జేసిబితో కూల్చివేశారు న్యాయం చేయాలంటూ బాధితులు సుబ్ర మణ్యం ఆచారి, సుప్రజలు కోరారు. శనివారం బాధితులు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లె మండలం బికేపల్లి గ్రామం సిటిఎం రోడ్డు శివాజినగర్‌కు చెందిన సర్వేనెంబర్ 371/2లో మా తండ్రిగారైన వెంకటరమణ పేరున ప్రభుత్వం పట్టా మంజూరు చేసిందన్నారు. ఆయన ఆ స్థలంలో ఇళ్ళు నిర్మించారన్నారు. ఆయన మరణాంతరం ఆ ఇంటిని కర్నాటకాకు చెందిన జయమ్మ అనే మహిళ నకిలీ పత్రాలు సృష్టించి ఇతరులకు విక్రయిం చిందన్నారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులకు విన్నవించుకోవడం జరిగిం దన్నారు. అయినా అక్రమంగా కొనుగోలు చేసిన వారు ఇంటిని జేసిబితో కూల్చి వేశారన్నారు. న్యాయం చేయాలని వారు కోరారు.

## నేడు నెలనెలా సీమ సాహిత్యం సదస్సు

వేవీయూ ఆగస్టు 19, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 123వ సదస్సును రేపు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి పేర్కొన్నారు. ఈ 123వ సదస్సులో 'డి.కె.చదువుల బాబు జీవితం %--% సాహిత్యం' అనే అంశంపై కర్నూలుకు చెందిన కథారచయిత మరియు బాలసాహితీవేత్త డా. ఎం.హరికిషన్ ప్రసంగిస్తారన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలి

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

రామసముద్రం, ఆగస్టు 19 ప్రభాతవార్త :



మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో శనివారం ఎంపిపి కుసుమకుమారి ఆధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగిం ది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే నవాజ్ బాషా ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా సేవలు అందించాలని, ప్రతి కుటుంబానికి ఉచిత సేవలు, సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తెలుసు కొని సేవలు అందించాలని సూచించారు. జడ్పిటిసి రామచంద్రారెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు, ఎంపిడిఓ నారాయణ స్వామి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ నూరుల్లాభార్గవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినోద్, వ్యవసాయశాఖ అధికారి మోహన్‌కుమార్, ఉపాధి హామీ ఏపిఎంగౌరీశంకర్, సుబ్రమణ్యం, విద్యుత్‌శాఖ, ఏఈ మస్తాన్‌వల్లి, హౌసింగ్ ఏఈ గణేష్, పంచా యిత అధికారులు, సర్పంచ్‌లు, రెడ్డప్పనాయుడు, మినికి సుబ్బారెడ్డి, బాలప్ప, గెవెన్న, తిప్పరాజు, చరణ్ రవి, శ్రీనివాసరెడ్డి, జీకె.చంద్ర, ఆదినారాయణ, ఎంపిటిసిలు రెడ్డప్ప, రమణారెడ్డి, రెడ్డివీరేగౌడు పాల్గొన్నారు.

## శ్రావణ శనివారం ప్రత్యేక పూజలు

రామసముద్రం, ఆగస్టు 19 ప్రభాతవార్త :

మండలంలోని దిన్నిపల్లె సమీపంలో ఉన్న గెవితిమ్మయ్యమోరులో కొలువైన గెవితిమ్మరాయ ఆలయంలో శ్రీలక్ష్మీ జనార్థన్‌స్వామికి ప్రత్యేక అలంకరణ చేసి శ్రావణ శనివారం పూజలు నిర్వహించారు. మనికి వద్ద కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా ప్రత్యేకంగా శ్రావణ శనివారం పూజలు నిర్వహించారు. మోరుకొండలో వున్న గెవితమ్మరాయులు ఆలయం లో అర్చకులు కులశేఖర్, అనీల్ స్వామి, బాబుస్వామి ప్రత్యేకంగా దేవున్ని అలంకరించి భక్తుల దర్శనార్థం కల్పిం చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఛైర్మెన్ గురుమూర్తి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ఛైర్మెన్ ఆలయం ముందు జేసిబితో రోడ్లు విస్తరణ చేసి, ప్రత్యేకంగా భక్తులకు క్యూలైను ఏర్పాటు చేసి తాగునీరు, తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే లక్ష్యం

మదనపల్లెక్రైం, ఆగస్టు 19 ప్రభాతవార్త :



విద్యార్తుల సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా ఉపాధ్యాయుల బోధనల్లో మార్పులు రావాలని డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం అన్నారు. శనివారం స్థానిక వివేకానంద మున్సిపల్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అమలవుతున్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ చే జరుగుతున్న బోధనా విధానాన్ని పరిశీలించారు. బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారందరికి బడుల్లో చేర్పించాలన్నారు. విద్యార్థులు అందరూ బడిలోచేరి చదువు కొనసాగించే బాధ్యత ఉపాధ్యాయులు, హెచ్ఎంలపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాం

కళాశాల ప్రిన్సిపాల్

రామసముద్రం, ఆగస్టు 19 ప్రభాతవార్త :



రామసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లా డుతూ కళాశాలలో చదువుతన్న పిల్లలు విద్యలోనే కాకుండా సాంస్కృతిక కళలలో రాణించడం సంతోషంగా ఉంద న్నారు. కళాశాలను స్థాపికి 22ఏళ్ళు పూర్తి అయ్యిందని 170మంది విద్యార్థులకు ఉన్నారని విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించడంలో అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## రేపటి నుండి ఎమ్మెల్యే పల్లెబాట కార్యక్రమం

పెద్దమండ్యం ఆగస్టు 19 ప్రభాతవార్త



రేపటి నుండి మండలంలోని అన్ని పంచాయితీలలో సెప్టెంబర్ 7 వరకూ పల్లెబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలపై ఆరాతీసి పరిష్కరించడం జరుగుతుందని ఎంపిడివో శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని అ ందరు మండల అధికారులుతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. మండలంలోని అందరు అధికారులు సర్పం చులు, ఎంపిటీసీలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పల్లెబాట కార్యక్రమం లో వారివారి శాఖల ఆధారంగా జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాల లబ్ధి, వారిఖాతాలకు జమచేసి నసొమ్ము వివరాలతో సిద్ధంగాఉండి అడిగినవెంటనే తెలియపరిచేవిధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పూర్ణ చంద్రికా రమేష్, జడ్పీటీసి పీరమ్మ, తాసీల్దార్ రాము, వైస్ఎంపిపి చంద్రారెడ్డి, సర్పంచులు. మండలస్థాయి అధికారులు,పాల్గొన్నారు.

## యూత్ గేదరింగ్ కార్యక్రమానికి తరలి వెళ్లిన రెడ్డిసంఘం కార్యవర్గం

పీలేరు, ఆగస్టు 19 ప్రభాతవార్తః



కలికిరి మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అధినేత్రి సుమతి అధ్యక్షతన తిరుపతి లోని కొరమేనుకుంట సమీపంలోని అనంత రెసిడెన్సీ నందు శనివారం మధ్యాహ్నం యూత్ గేదరింగ్ కార్యక్రమానికి కలికిరి ధరణి హోటల్ దగ్గర నుంచి రాష్ట్ర రెడ్డి సంఘం కార్యవర్గం ప్రముఖ పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర యంలో తిరుపతికి తరలి వెళ్లారు. రెడ్డి సంఘం నాయకులు పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధినేత్రి సుమతిగారు చేపట్టిన యూత్ గేదరింగ్ కార్యక్రమం విజయవంతం చేయాలని రెడ్డి సంఘం నాయకుల్ని పిలుపునిచ్చారు. రెడ్డి సం ఘం ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తిరుపతికి తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో న్యాయవాధి రాంప్రసాద్‌రెడ్డి ఇండియన్ పబ్లిక్ స్కూల్ అధినేత ఆదినారాయణరడ్డి, రెడ్డెప్పరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి విజయకుమార్‌రెడ్డి, జయరామిరెడ్డి, అమరనాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సెప్టెంబరు 9న మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

పీలేరు,ఆగస్టు 19 ప్రభాతవార్తః



సెప్టెంబరు 9న మెగా లోక్ అదాలత్‌ను విజయ వంతం చేయాలని సిని యర్ సివిల్‌జడ్జి ఎం. శ్రీని వాసలు నాయక్ అన్నారు. శనివారం స్థానిక కోర్టులో న్యాయ వాదులకు, పోలీసు లుకు, బ్యాంకు అధికారు లకు లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గమన్నారు. ఇరువర్గాలను ఒప్పించి మరెన్ని ఎక్కువ కేసు లు పరిష్కార మయ్యేలా ప్రతి ఒక్కరు కషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్సారి, న్యాయవాధులు షౌకత్, నిరంజన్‌లు పాల్గొన్నారు.

## 2500కిమీ మైలురాయి చేరుకున్న లోకేష్ పాదయాత్ర

వీరబల్లిలో టిడిపి నాయకులు, కార్యకర్తల సంబరాలు

వీరబల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రతిష్టా త్మకంగా చేపట్టిన యువగళం పాద యాత్ర శనివారం నాటితో 2500 కిలో మీటర్ల మైలురాయిని చేరుకుంది .ఈ సందర్భంగా వీరబల్లి మండలం లోని ఓదివేడు గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవడం జరిగింది. లోకేష్ బాబు గారు చేపట్టిన పాదయాత్రకు ఈ సైకో ప్రభుత్వం ఎన్నో ఆటంకాలు కల్పించినప్పటికీ యువ గలం ప్రభంజనం ఉవ్వెత్తున కొనసాగుతుందని తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు ఏకమై అడుగడుగునా యువ నేతకు అఖండ స్వాగతం పలుకుతున్నా రన్నారు. ఈ పాద యాత్రలో అందరి సమస్యలను తెలుసుకుంటూ రాబోయే మన ప్రభుత్వంలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామంటూ ప్రతి ఒక్కరికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఓది వీడు మాజీ సర్పంచ్ వెంకట రామరాజు, వీరబల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి, టిడిపి నాయకులు సిద్దిరాజు, రాంప్రసాద్ నాయుడు, సుబ్బరామరాజు, చంద్రశేఖర్ రాజు, నాగప్ప నాయుడు ,అంజనీ కుమార్ నాయుడు, సదాశివరాజు, రామకృష్ణంరాజు ,సుధాకర్, సుబ్బరామ ,నాగరాజు నాయుడు, తెలుగు యువత నాయకులు పవన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని బ్యాంకుల సేవలు ఒకే చోట

ఏజీఎం ఆర్. అనిల్‌కుమార్

కడప ఆగస్టు 19, ప్రభాతవార్త

అన్ని బ్యాంకు సేవలు ఒకే చోట వినియోగించుటకు ఖాతాదారుల సేవా కేంద్రం ఇన్చార్జి సుధాకర్ ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏజీఎం ఆర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు, శనివారం కడప నగరంలోని ఏడు రోడ్ల సర్కిల్ ఎస్బిఐ ఎదురుగా ఎస్బిఐ సేవా ఖాతాదారుల సేవా కేంద్రం ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు ఒకే చోట ఎస్బిఐ సేవా కేంద్రంలో సేవలను వినియోగించుకోవచ్చు అని అన్నారు. అనంతరం ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఇంచార్జి సుధాకర్ మాట్లాడుతూ నగరంలో రెండో బ్రాంచిగా ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ సేవా కేంద్రంలో స్టేట్ బ్యాంక్ జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ ,అన్ని బ్యాంకుల వారికి డిపాజిట్స్ విత్డ్రాలు, మనీ ట్రాన్సుర్స్ , ఆధార్ ద్వారా అన్ని బ్యాంకుల నుండి డబ్బులు తీసుకునెటువంటి సర్వీసులు లోన్స్, క్రెడిట్ కార్డ్స్ అన్ని బ్యాంక్ సర్వీసులను నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో సీఎం రవి సుందర్, ఎఫ్ ఐ యం సురేష్, డిస్టిక్ మేనేజర్ కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## సౌమ్యనాథస్వామి ఆలయంలో జిల్లా పరిషత్ ఛైర్మన్

నందలూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీసౌందర్యవల్లి సమేత శ్రీసౌమ్య నాథస్వామి ఆలయానికి ఉమ్మడి కడపజిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి శనివారం దర్శనానికి రావడం జరిగింది. ఆయన రాక సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శనం చేసుకుని భక్తులకు ఏర్పాటు చేసిన ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ ఛైర్మన్ సౌమిత్రి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, ఆలయ సిబ్బంది ప్రజల్లో పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి అండగా అతికారి దినేష్

నందలూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త



నందలూరు మండలానికి చెందిన జనసైనికుడు యెద్దల నరసింహ వారి తల్లి కడుపు క్యాన్సర్‌తో గత కొద్దిరోజు లుగా బాధపడుతూ చికిత్స పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజంపేట యువ నాయకులు అతికారి దినేష్ జనసైనికుడు నరసింహా ఇంటికి వెళ్లి వారి తల్లిని పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ధైర్యం చెప్పారు. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. జనసైని కుడు నరసింహాతో అతికారి దినేష్ మాట్లాడుతూ ఇప్పుడే కాదు భవి ష్యత్తులో కూడా మీకు మీ కుటుంబానికి అండగా ఉంటానని, మీకు ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల జనసేన నాయకురాలు కొట్టే మణెమ్మ, జనసేన నాయకులు ఉల్లి ఉపేంద్ర, మంకు వెంకటేష్, మస్తాన్‌రాయల్, రామక్రిష్ణ, కొట్టే హరి, ఆకుల శివ, సానిపాయి జనసేన నాయకులు గుగ్గిళ్ల నాగార్జున, హేమంత్, పోలిశెట్టి శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్ర, పశువైద్య నూతన భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త



రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సంబేపల్లె లో నూతనంగా నిర్మించిన వై ఎస్ ఆర్ రైతుభరోసా కేంద్ర ,పశు వైద్య నూతన భవనల ప్రారంభంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, జెడ్ పి టిసి గొర్ల కవిత, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మండల నాయ కులు గొర్ల రమేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డితో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైయస్ ఆర్ రైతు సంక్షేమానికి కృషిచేసి రైతు పక్షపాతిగా ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ నిలిచారన్నారు అదే బాటలో వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తూ రైతుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు ఏర్పాటు చేశారని అవి విజ్ఞాన కేంద్రాలుగా ఉపయోగపడు తున్నాయన్నారు మండల కేంద్రమైన సంబేపల్లిలో 86లక్షలు నిర్మించిన ప్రాంతీయ పశు వైద్య భవనాన్ని ఆయన ప్రారం భించారు 1000 మూగజీవాల వైద్య సేవలకు ఒక వెటర్నరీ అసిస్టెంట్ ను నియమించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి ఛైర్మన్ మాధవరెడ్డి జిల్లా పరిష వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ డా. శ్రీనివాసులు నాయుడు తాసిల్దార్ మహేశ్వరి బాయ్ ఎంపీడీవో నరసింహులు వెటర్నరీ ఏడి డాక్టర్ శ్రీధర్ రెడ్డి సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు

## సురభి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌వో

చక్రాయపేట, ఆగస్టు 19ప్రభాతవార్త:



మండలంలోని సురభి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మహ దేవపల్లె హెల్త్ వెల్నెస్ సెంటర్ ను జిల్లా వైద్యాధికారి నాగరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అక్కడ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భార్గవి రికార్డ్స్ మందులు తనిఖీ చేశారు. అక్కడ విలేజ్ క్లినిక్‌ను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. గంగారపు వాండ్లపల్లె ఏమనైజేషన్ సెషన్ బెనిఫిసిరి లిస్టు, డ్రైడే ఓపి పరిశీలించారు. అనంతరం పిహెచ్‌సి టార్గెట్ నూరుశాతం ఉండేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో సుధాకర్, సురభి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివప్రసాద్, రమేష్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి జేఏసీ బలోపేత లక్ష్యంగా యూత్ గ్యాదరింగ్ కార్యక్రమం

– రెడ్డి జేఏసీ నాయకుడు పులి సత్యనారాయణరెడ్డి



**కలికిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెడ్డి జేఏసీ కార్యవర్గం బలోపేత లక్ష్యంగానే యూత్ గ్యాదరింగ్ కార్యక్రమం గ్లోబల్ ఫౌండేషన్ అధినేత్రి సుమతి నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెడ్డి జేఏసీ కార్యవర్గ సభ్యుడు పులి సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్‌లో జరిగిన కలికిరి మల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ అధినేత్రి సుమతి ఆధ్వర్యంలో జరిగిన గ్యాదరింగ్ కార్యక్రమానికి కలికిరి నుంచి అధిక సంఖ్యలో రెడ్డి జేఏసీ సంఘం నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాంప్రసాద్‌రెడ్డి, రెడ్డి జేఏసీ సంఘం నాయకులు వై.ఆదినారాయణరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, శేషుకుమార్‌రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

# ఉచితంగా పాఠశాలకు వెళ్లే దారి స్థలం విరాళం

**కలికిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

కలికిరి మండలం రెడ్డివారిపల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు గత కొద్ది రోజులుగా దారి లేక ఇబ్బందులు పడేవారు. దీంతో ఈ సమస్యను ఎంపీడీవో గంగయ్య, పలువురు దాతల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో రెడ్డివారిపల్లె గ్రామానికి చెందిన దాతలు మూలంటి చంద్రశేఖర్‌రెడ్డి, మూలంటి దేవేంద్రరెడ్డి, గుర్రం వెంకట కృష్ణారెడ్డి, మూలంటి శివారెడ్డి, రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డిలు ముందుకు వచ్చి రూ.6.14విలువ చేసే తమ సొంత స్థలాన్ని విరాళంగా విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు వెళ్లే దారిని అందజేశారు. శనివారం ఎంఈవో కరీముల్లా పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను ఎంపీడీవో గంగయ్యకు ఎంఈవో కరీముల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమాజంలో తమ వంతు విద్యార్థులకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ఈ భూమిని విరాళంగా అందజేసినట్లు వారు పేర్కొన్నారు. కలికిరిలో ప్రస్తుతం భూములకు అధిక రేట్లు ఉన్న తరుణంలో దాతలు ఉచితంగా పాఠశాలకు దారి ఇవ్వడంతో పలువురు ప్రజా ప్రతినిధులు, మేధావులు, అధికారులు సైతం దాతలను అభినందించారు.

# రెడ్డి అన్న ప్రసాదాల నిలయాన్ని ప్రారంభించిన జెడిపి చైర్మన్



**ఒంటిమిట్ట, ఆగస్టు19, ప్రభాతవార్త:** మండలంలోని నడింపల్లి సమీపాన కడప–చెన్నై ప్రధాన రహ దారిలో కోదండరామస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెడ్డి అన్నదాన ప్రసాద నిలయాన్ని శనివారం జెడ్‌పి చైర్మన్ ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా గోవుకు పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాలనుంచి వచ్చే కోదండరాముని భక్తులు ఇక్కడ అన్న ప్రసాదాలు స్వీకరించాలని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర డైరక్టర్లు ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, కమిటి సభ్యులు నిత్యానందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాయకులు మేకపాటికిషోర్‌కుమార్‌రెడ్డి,యూగేశ్వర్‌రెడ్డి,టక్కోలి శివారెడ్డి, నల్లగోందు వెంకటసుబ్బారెడ్డి, రఘురాంరెడ్డి తదితరులుపాల్గోన్నారు.

# జగనన్న లేఅవుట్‌లో విస్తృత తనిఖీలు



**తంబళ్లపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీలోని జగనన్న లే అవుట్‌లో ఇంటి పట్టాల తారుమారును మండల స్థాయి అధికారులు తనిఖీలు చేపట్టారు. శనివారం తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, హౌసింగ్ ఏఈ సుజాత, సర్పంచ్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో జగనన్న లేఅవుట్‌లో పలువురి ఇంటి పట్టాల నెంబర్లు తారుమారు అయ్యాయని ఫిర్యాదు రావడంతో వారు ప్రతి ఇంటిని విచారణ చేసి తనిఖీలు చేపట్టారు. లే అవుట్‌లో ఇంటి స్థలాల ప్లాట్ నెంబర్ల లబ్ధిదారులకు ఇతర నెంబర్లు ఉండడంపై గమనించి ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు పంపిణీ జరుగుతుందని నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలంతో పాటు పక్కా గృహం మంజూరుకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆయన ఆదేశాల మేరకు ప్రతి నిరుపేద ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీంద్రనాయక్, కార్యదర్శులు సోమశేఖర్, రమణ, వీఆర్‌ఓ రమణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శేషు, హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా పోస్టులు భర్తీ చేయాలి

**కలికిరి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

కలికిరి మండంలోని మొరంకిందపల్లె పత్తేగడ, మునోళ్లపల్లె పంచాయతీల్లో కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని ఆయా పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఆశా పోస్టుల భర్తీ ప్రభుత్వం చేసినప్పటికీ కలికిరి మండలంలో ఆశా పోస్టుల భర్తీకి నోచుకోలేదు. గతంలో జనాభా తక్కువగా ఉండేది. ఆ ప్రాతిపదికనే వైద్యాధికారులు పోస్టులు ఖాళీ చూపిం చడం లేదని ఆరోపణలున్నాయి. కానీ ప్రస్తుతం జనాభా పెరిగింది. దీంతో ప్రస్తుతం ఉన్న అరకొర ఆశా కార్యకర్తలు విధులు నిర్వహించడం ఇబ్బందిగా మారింది. కాబట్టి ఉన్నతాధికారులు ప్రస్తుతం జనాభా ప్రాతిపదికరను దృష్టి లో ఉంచుకొని 3 పంచాయతీల్లో అదనంగా ఆశా కార్యకర్తల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి పోస్టులు భర్తీ చేసి గ్రామీణ ప్రాంత ప్రజలకు, బాలింతలకు, చిన్నారులకు, గర్భవతులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు.

# నూతన ఓటర్ల అన్వేషణ వేగవంతం చేయండి

– తహసీల్దార్ శ్రీనివాసులు



**తంబళ్లపల్లె, ఆగస్టు 19, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలోని బి.ఎల్.ఒ.లు (ఫారం-6) తమ పరిధిలోని నూతన ఓటర్ల అన్వేషణ వేగవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌ఓలతో ఆయన సమీక్ష జరిపి నూతన ఓటర్ల నమోదులో చురుగ్గా ఇంటింటా సర్వే నిర్వహించాలన్నారు. చనిపోయిన ఓటర్లు తొలగింపు, నియోజకవర్గంలో షిఫ్టింగ్ ఓట్లు, వృద్ధుల ఓట్లు పరిశీలించి ఇంటి డోరు నెంబర్లు సరిగా గుర్తించి నమోదు చేయాలన్నారు. పాఠశాల గదులలో నిర్వహించే పోలింగు బూతులు అసౌకర్యంగా ఉంటే తన దృష్టికి తేవాలని ప్రత్యామ్నాయ భవనం ఏర్పాటుకు సూచనలు ఇవ్వాలన్నారు. సోమవారం సాయంత్రానికి బీఎల్‌ఓలు పూర్తి సమాచారంతో తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో మండలంలోని బీఎల్‌ఓలు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు



**దువ్వూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతా రామ ధ్వజ అంకాళమ్మ, నల్లాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు 3 రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. మొదటి రోజు గంగా పూజ, కంకణ దారణ, కలశ స్థాపన, 2వ రోజు మహ మంగళహారతి, దీక్షా హోమం, గణపతి హోమం, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 3వ రోజు శనివారం యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, విశేష అలంకార సేవలు, మంత్రపుష్పం, సీతా రాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాజీ మంత్రి డా.డీఎల్ రవీంద్రారెడ్డి, తెదేపా మైదుకూరు ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్‌యాదవ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యం

ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బయారెడ్డి



రాయచోటి ఆగస్టు 19, ప్రభాతవార్త

క్రీడలతోనే మానసిక ప్రశాంతత, ఏకాగ్రత సాధ్యపడుతుంది అని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ భయ్యా రెడ్డి అన్నారు. స్థానిక అన్న మయ్య జిల్లా కేంద్రం రాయచోటి పరిధిలోని విఆర్ సిబిఎస్సి పాఠశాల ఆవరణంలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వార్షికోత్సవాల సందర్భంగా 16 నుండి 19వ తేదీ వరకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీల బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంకు డాక్టర్ భయ్యారెడ్డి ముఖ్యఅతిథిగా హాజ రయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించి 87 సంవత్సరాలు పూర్తి చేసుకుని 88వ సంవత్స రంలోకి అడుగుపెట్టిన సందర్భంగా భారతదేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం మాజన్మ హక్కు అని బ్రిటిష్ పరాయి పాలకులను తరిమికొట్టిన చరిత్ర కలిగిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారు కొనియాడారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించాలని అప్పుడే భవిష్యత్తులో చదువుతోపాటు ఇతర సమస్యలను ఎదుర్కొని నిలబడి గొప్ప విజయాలు సాధించగలుగుతారని వారు అన్నారు. ఈ సందర్భంగా వి.ఆర్ విద్యాసంస్థల అధినేత వెంకట రామిరెడ్డి (వి.ఆర్), అర్చన విద్యాసంస్థల అధినేత మదనమోహన్ రెడ్డి ,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ క్రీడారంగంలో రాణించిన వారు అన్ని రంగాలలో విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార, వాణిజ్య రంగాలలో విజయాలు సాధిస్తారని విద్యార్థులు అందరూ తప్పనిసరిగా క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, కె రామాపురం ప్రధానోపాధ్యాయులు నాగముని రెడ్డి, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు కృష్ణప్ప, మహేష్, సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సుంకు రవీంద్ర, విశ్వనాథ నాయక్, డాన్స్ మాస్టర్ షేక్ రేష్మ, మహిళా సమాఖ్య నాయకురాలు సుమిత్రమ్మ, ఏఐఎస్ఎఫ్ రాయచోటి ఏరియా కార్యదర్శి లోకేష్, ఏరియా ఉపాధ్యక్షుడు వెంకట కుమార్, ఏరియా నాయకులు ప్రశాంత్, గిరి బాబు, ఓబులేసు, వెంకటేష్, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యా యులు ,మరియు వి.ఆర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అసాది ఆదెయ్యను అభినందించిన ప్రసాద్‌బాబు



రాయచోటి ఆగస్టు 19, ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గం రాయచోటి రూరల్ మండలం శిబ్యాల గ్రామ పంచాయతీలో జరిగిన 12వార్డు ఎన్నికలలో తెలుగుదేశం బలపరిచిన అసాది అదెయ్య 11ఓట్ల ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థిపై ఘనవిజయం సాధించారు, ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఘనవిజయం సాధిం చిన అదెయ్యను అభినందించారు, ఆదెయ్య గెలుపు కు కృషి చేసిన శిబ్యాల గ్రామ నాయకులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ మోహన్ రాజు, శిబ్యాల నారాయణరెడ్డి, జయరమ రాజు,గంగిరెడ్డి,సర్పంచ్ పల్లపు వాసు, మాజీ సర్పంచ్ బసయ్య, సుబ్బయ్య నాయుడు ఇతర గ్రామ నాయకు లకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈసందర్భంగా మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబుకి ఘజమాల వేసి శాలువ కప్పి సన్మానం చేశారు, ఈ విజయంలో మాకు వెన్నంటి వుండి అన్నివిధాల సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రజలకు అందుబాటు లో వుండి భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు,

# స్వదేశానికి చేరిన మహిళ..

**కడప కార్పొరేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

ఏపీ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఎన్ఆర్టీఎస్) సహకారంతో ఉత్తరాది లక్ష్మీదేవి సురక్షితంగా స్వదేశానికి చేరిందని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ పేర్కొన్నారు. కడప శివానందపురానికి చెందిన ఉత్తరాది లక్ష్మీదేవి 2918లో ఇంటి పని నిమిత్తం కువైట్‌కు వెళ్లిందన్నారు. ఆమెకు మెడికల్ ఫెయిల్ అవడంతో కువైట్‌లో మరో ప్రదేశంలో పని చేసుకుంటూ ఉండేదని వచ్చిన దాంతో కొంత ఇండియాలోని తన కుటుంబ సభ్యులకు పంపిస్తూ ఉండేదని తెలిపారు. కువైట్‌లో పోలీసు తనిఖీలు ఎక్కువ కావడంతో ఇండియాకు వెళ్లడానికి సహాయం చేయాల్సిందిగా కువైట్ వైకాపా కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేష్‌లను ఆమె ఆశ్రయించి అభ్యర్థించిందన్నారు. భారత రాయభార కార్యాలయ అధికారులతో వారు మాట్లాడారు. ఇండియన్ ఎంబరీ పేపర్ వర్కును సామాజిక కార్యకర్త చింతా రెడ్డయ్యరెడ్డి పూర్తి చేశారు. శనివారం లక్ష్మీదేవి స్వదేశానికి సురక్షితంగా తిరిగి చేరుకున్నారని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏపీఎన్ఆర్టీ సొసైటీ చైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో హేమలత, డైరెక్టర్ ఇలియాస్, రీజనల్ కోఆర్డినేటర్ మహేష్ రెడ్డి, ఇండియన్ ఎంబసీ అధికారులకు, కువైట్ కన్వీనర్ బాలిరెడ్డి, సామాజిక కార్యకర్త రెడ్డయ్యరెడ్డిలకు లక్ష్మీదేవి ధన్యవాదాలు తెలిపారు.

# బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

వైవీయూ పరిధిలో ఉన్న బీఈడీ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం గా నడుపుతూ కనీస మౌలిక వసతులు లేని భవనాలలో ఏర్పాటు చేసుకొని ధనార్జనే ధ్యేయంగా అడిమషన్లు చేసుకుంటున్నారని ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ ఆరోపించారు. ఎటువంటి క్లాసులు నిర్వహించడం లేదన్నారు. కళాశాలలకు అవసరం లేకున్నా పరీక్షల పేరుతో రావాలని మోసం చేస్తున్నారన్నారు హాజరు లేని వారిని అమౌంట్ కడితే హాల్ టికెట్ ఇస్తాము లేకుంటే ఇవ్వమని బెదిరించడం జరుగుతోందన్నారు. టీచింగ్ ఫీల్డ్ ఎంచుకుంటే విద్యార్థులకు వారు చెప్పేది శూన్యమన్నారు. తక్షణం ఈ కళాశాలలో చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సీడీసీ కళాశాలల అభివృద్ధి మండలి సుబ్బరాయుడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఓ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# డీఈవో అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలి

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

కడప జిల్లా విద్యాశాఖాధికారి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టరును సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్ఆర్టీఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.గంగరాజు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల్లో జిల్లా విద్యాశాఖాధికారి భారీగా అక్రమాలకు పాల్పడ్డారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుంచి పాఠశాల సహాయకులుగా పదోన్నతి పొందిన వారిని వారి వినతి మేరకు రివర్షన్ ఇచ్చి 16% హెచ్ఆర్ఏలో ఇచ్చారన్నారు. ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, ఉపాధ్యాయులను దుర్భాషలాడడం, వేధించడం డీఈఓకు తగదన్నారు. డీఈవోపై పలు ఆరోపణలు వస్తున్నా ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి డీఈవో వినతిపై అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం తగదన్నారు. జిల్లా కలెక్టరు స్పందించి డీఈవోపై ప్రత్యేక విచారణ జరిపితే ఇంకా అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఈ విషయంపై సీఎంకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

# అమీర్‌బాబుకు సన్మానం

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



సభకు సంబంధించిన ఆయన యాదవ సోదరులందరికీ ఎంతో సహాయ సహకారాలు అందదండలు అందించారు. అందువల్ల మా యాదవ సోదరులందరి తరుపున ఆయనను సన్మానించడం నిర్వహించినట్లు తెదేపా పార్లమెంటు ఆర్గనై జింగ్ సెక్రటరీ బుర్రిరెడ్డయ్య యాదవ్, తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్‌లు అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కడప మహిళా నగర ప్రధాన కార్యదర్శి వరదా పార్వతి యాదవ్, 6వ డివిజన్ ఇన్‌ఛార్జి వరదా కిరణ్‌కుమార్ యాదవ్, చిన్నచౌకులోని తెదేపా సీనియర్ నాయకులు అచ్చయ్య యాదవ్, నరసింహ యాదవ్, పుట్లంపల్లి ఈశ్వరయ్య యాదవ్, మృత్యుం జయకుంట రమేష్‌బాబు, 3వ డివిజన్ తెదేపా సీనియర్ నాయకులు శ్రీని వాసులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ ఫలితాలలో సత్తా చాటిన వేదవ్యాస విద్యార్థులు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త



యోగి వేమన యూనివర్సిటీ సెమిస్టర్ డిగ్రీ పరీక్షా ఫలితాలలో శ్రీ వేద వ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థి, విద్యార్థినులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరెస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సెకండ్ సెమిస్టర్ యంపిసిఎస్ విభాగంలో యస్.ముష్కాన్ 9.39, యు.నాగేశ్వరి 9.21. యం.ఎస్.సిఎస్ విభాగంలో జి. వెంకట జ్యోతి స్వరూప్ 9.41, కే.అనూష 8.91. బి.కామ్ విభాగంలో సి.పద్మజ 8.71, బి.విజయ 8.66. నాల్గవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో వి.గాయత్రి 9.5, కే.మునిదేవి 9.32. యం.ఎస్.సిఎస్ విభాగంలో బి.శ్రీదీక్షిత 9.6, బి.గురు చైతన్య 8.82. బి.కామ్ విభాగంలో ఎ.హర్షిత 8.48, కే.నాగలక్ష్మి8.42. ఐదవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో యల్.ప్రశాంతి 9.58, జి.నాగలక్ష్మి9.49. యం.ఎస్. సిఎస్ విభా గంలో వి.నందిని 8.85, ఇ.కరుణకుమార్ 8.7. బి.కామ్ విభాగంలో సి.కిరణ్ 8.81, యల్.స్రవంతి 8.8. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శన రెడ్డి, యన్.యస్.యస్ కోఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# రెండు కార్లు ఢీ... ఆరుగురికి గాయాలు



చిన్నమండెం ఆగస్టు 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని మదనపల్లి రాయచోటి ప్రధాన రహదారిలో మల్లూరు క్రాస్ రోడ్డు సమీపంలో శనివారం తెల్లవారుజాము రెండు కార్లు ఢీకొన్న సంఘ టనలో 6 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఈలా ఉన్నాయి బెంగ ళూరుకు వెళ్లి తిరిగి వస్తున్న ఏపీ16సీయల్ 1241ఇన్నోవా కార్లో కడపకు చెం దిన డ్రైవర్ సలీం మరో నలుగురు ఉన్నారు. అదే సమయంలో విజయవాడ వైపు నుండి బెంగళూరుకి వెళ్తున్న కె ఏ 01ఎంవి6865 ఎస్ క్రాస్ కారులో డ్రైవర్ చెన్నారావు మరో ఇరువురు ఉన్నారు .విజయవాడ నుంచి బెంగళూరు వెళుతున్న కారు అతివేగంతో అజాగ్రతతో ఇన్నోవా కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇన్నోవాలో ప్రయాణిస్తున్న జబ్బీర్, జుబేర్, సలీంకు గాయాలయ్యాయి. ఎస్‌క్రాస్ కారులో ప్రయాణిస్తున్న బాబురావు చెన్నారావు సాయిబాబాకు కూడా గాయలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు సంఘటనకు చేరుకొని వారిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో కార్ల ముందు భాగాలు నుజ్జునుజ్జు అయ్యా యి. ఈ మేరకు ఇన్నోవా వాహన బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఓబులేసు తెలిపారు.

# ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చు

ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఏ రంగంలోనైనా విశేష ప్రతిభను చూపిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. పట్టణానికి చెందిన సాయి వర్షిత డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికవడంతో ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ప్రముఖ కవి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్యులు డాక్టర్ వరుణ్‌కుమార్ రెడ్డి శనివారం శ్రీరాములపేటలోని ఉపా ధ్యాయ సేవా కేంద్రంలో దుశ్శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాయల సీమ ప్రాంతానికి చెందిన యువతి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగాన్ని సాధించడం ఈ ప్రాంతానికే గర్వకార ణం అన్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఈమె పట్టుదలతో లక్ష్యాన్ని సాధించడం అభినంద నీయమన్నారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా ఉన్నత ఉద్యోగాలు సాధించగలరని నిరూపించిన సాయి వర్షిత ఎందరికో ఆదర్శవంతంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్‌టిఏ నాయ కులు అంకల్ కొండయ్య, బోగా గంగాధర్, వారాది మధు, ఓబులేసు,పెన్స్ నర్స్ ఈసీ నెంబర్ రెడ్డన్న, కె.మల్లన్న గౌడ్ పాల్గొ న్నారు.

# గాయపడిన వార్డు సభ్యున్ని పరామర్శించిన టిడిపి నాయకులు



వీరబల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త

వీరబల్లి మండలం ఓదివేడు గ్రామ పంచాయతీ పెద్ద మాదిగపల్లెకు చెందిన వార్డు సభ్యులు నాగేశ్వర ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు ఎం భాను గోపాల్ రాజు తెలుగుదేశం నాయకులతో కలిసి పరామర్శించారు. మంచి పౌష్టికాహారం తీసుకొని త్వరగా కోలుకోవాలని అయన సూచించారు. ఈ కార్య క్రమంలో ఓది వీడు మాజీ సర్పంచ్ వెంకట రామరాజు ,వీరబల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు రెడ్డి టిడిపి నాయకులు సిద్దిరాజు, రాంప్రసాద్ నాయుడు, సుబ్బరామరాజు, చంద్రశేఖర్ రాజు, నాగప్ప నాయుడు ,అంజనీ కుమార్ నాయుడు, నాగరాజ నాయుడు, పవన్, వినయ్ పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమంలో పాల్గొన్న జడ్‌పి చైర్మన్, ఎంపిపి



వీరబల్లి ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని తాటిగుంటపల్లి పంచాయతీ శికారిపాలెంలో వైసీపీ నాయకుడు మలగూర్ మనవరాలు రానా సుధా వివాహ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డిలు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో తాటిగుంటపల్లి సర్పంచ్ గోపినాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్ర రెడ్డి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు శ్రీరాములు రెడ్డి, కొండూరు సుబ్బరామ రాజు,మాలాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవ వేడుకలు

రాయచోటి ఆగస్టు 19, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవం ఘనంగా డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. సర్ రోనాల్డ్ రాస్ అను ఒక బ్రిటీష్ డాక్టర్ మలేరియా జ్వరాన్ని కలుగ చేసే ప్లాస్మోడియం పరాన్న జీవులు ఆడ ఏనాపిలస్ దోమలలో ఉన్నాయని గుర్తించి, మలేరియా జ్వరాల వ్యాప్తికి కారణం ఆడ ఏనాపిలస్ ధోమలే మన ఇండియా లోని తెలుగు గడ్డ ఐన సికింద్రాబాద్ నుండి ప్రపంచమునకు చాటి చెప్పాడు. రాయచోటి పట్టణం లోని మాసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులుచే ప్రతిజ్ఞ ఆరోగ్య అధికారి మహమ్మద్ రఫీ చేయించారు. డి.ఎమ్.ఓ.వేణుగోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు నినాదాలు చేస్తూ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డి.ఎమ్. హెచ్.ఓ. కార్యాలయంలో డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య ప్రపంచ దోమల దినోత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ డి.ఎమ్. హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య , జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్, డిప్యూటీ డెమో దేవశిరో మని, ఆరోగ్యవిద్యాధికారి మహమ్మద్ రఫీ,సబ్ యూనిట్ అధికారి మూజీబ్, ఎల్.టి.శివ ,డి.ఎమ్.హెచ్.ఓ కార్యాలయ సిబ్బంది ప్రధానో పాధ్యా యులు జానకి,ఆజినేయులు,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ద్వారక



రామాపురం ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని నీలకంఠరావుపేట మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డిని, సాఫ్ట్ వేర్ ఉద్యోగి వెంకటరామయ్య, కర్ణపు సుధాకర్ రెడ్డిలను శనివారం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి పరామర్శించారు. మండల కేంద్రంలోని సత్యనారాయణ కుమారుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి వెంకట రామయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించారు. నీలకంఠరావుపేట ఎంపీటీసీ గడికోట సుబ్బారెడ్డి, నల గుట్ట పల్లి గ్రామం కర్ణపు వాండ్లపల్లికు చెందిన కర్ణపు సుధాకర్‌రెడ్డిలు గుండెకు సంబంధించి సర్జరీలు చేపించుకొని విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం ఆయన వెళ్లి పరామర్శించి త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈయన వెంట గడికోట ఆంజనేయులు రెడ్డి, రాచపల్లి అంజనారెడ్డి, రామానుజల్ రెడ్డి పాల్గొన్నారు.

# బ్రాహ్మణవీధి ఆలయాల్లో అన్నదానం



గాలివీడు, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలకేంద్రం పెద్దూరు బ్రాహ్మణ వీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దక్షిణ ముఖంగా వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో దాదాపు 300 మంది భక్తులకు అన్నప్రసాధాలను అందజేశామన్నారు.అతి పవిత్రమైన శ్రావణ మాసం మొదటి శనివారం కావడంతో శ్రీ ఆంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రాబోవు నాలుగు శనివారాలు విధిగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరికృష్ణారెడ్డి రిషికేశ్, వీరారెడ్డి, రమేష్, మణికుమార్ పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో శిల్పకళా వర్కుషాపు



వైవీయూ ఆగస్టు 19, ప్రభాతవార్త

సాంప్రదాయ శాస్త్రీయ పద్ధతుల మధ్య వారధిని సృష్టించడానికి శిల్పం కళా చరిత్ర విభాగం చొరవ అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కి టెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు.డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో శిల్ప కళా వర్క్‌షాప్ నాలుగు రోజుల పాటు జరగనుందని శిల్ప కళా. విభాగ కోఆర్డినేటర్ దుర్గా ప్రసాద్ తెలిపారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ కడప గ్రామీణ ప్రాంతమైన ఓనిపెంటగా పిలువబడే కంసల వనిపెంట లిరన్‌వేర్ బీటింగ్ పనులకు ప్రసిద్ధి చెందిందని ఈ లోహ హస్తకళకు 300 సంవత్సరాల కంటే ఎక్కువ చరిత్ర ఉంది అని మరియు దీని సాంప్రదాయ క్రాఫ్ట్ పద్ధతి భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో శతాబ్దాలుగా ప్రసిద్ధి చెందింది అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, శిల్పకళ అధ్యాపకులు, అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని శాసిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేలా సైన్స్



కడప, ఆగస్టు 19 ప్రభాతవార్త :

ప్రపంచం శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవాత్మమైన మార్పులను చూస్తున్నదని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం, డేటా సైన్స్ రంగాలు విశేషమైన ఆదరణ పొందుతున్నదని కేఓఆర్ఎం కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట శేష గిరిధర్ ఆకుల తెలిపారు. కాలేజ్‌లో ఇంజనీరింగ్, ఎం బి ఎ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మన దైనందిన జీవితంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్‌లు భాగం అయ్యాయని ఆయన తెలిపారు. ఆరోగ్య పరిరక్షణపై వివిధ జబ్బులను కనుగొనేందుకు ఆర్టిషేయల్ ఇంటెలిజెన్స్ ఉపయోగపడుతుందన్నారు. కోవిడ్ మొదటి దశలో కూడా ఏఐనీ ఉపయోగించారని, మధుమేహం , కాన్సర్ మరియు ఎంఆర్ ఇ స్కానింగ్, రోబోటిక్స్, ఫ్రాడ్ డిటెక్షన్, బిజినెస్ అప్లికేషన్స్, వ్యవసాయ రంగం, ఆటోమొబైల్ రంగంలలో ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఉపగియపడుతుందని తెల్పారు. నిన్నటి చంద్రయాన్‌లో కూడ ఈ టెక్నాలజీ లను ఉపయోగించారని తెలిపారు. విదేశాలలో డ్రైవర్ రహిత కార్లు ఈ టెక్నాలజీ ద్వారా నడుపుతున్నారని , బైదు కంపనీ ఇందులో ముందంజ లో ఉందని ఆయన అన్నారు. యూజర్ డేటా ద్వారా నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ లాంటి ఎంటర్టైన్మెంట్ రంగాలలో కూడా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వాడుతున్నారని అన్నారు. విశ్వవ్యాప్తమైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పటి రోజుల్లో ప్రతి మనిషితో మమేకవుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. అలాగే డేటా అంటే డబ్బు కంటే గొప్పదని, డేటాను పదిలంగా ఉంచుకునేందుకు ప్రతి కంపెనీ వివిధ టెక్నాలజీలను వాడుతున్నదని తెలిపారు. ఇందు కొరకు డేటా అనలిస్ట్, డేటా సైంటిస్ట్ లను గొప్ప జీతాలు ఇచ్చి నియామకాలు చేస్తున్నారనీ తెలిపారు. తమ కళాశాలలో ఈ రంగాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు తో పాటు వివిధ కంపెనీల ప్రతినిధులుతో బోధన చేపిస్తున్నమని ఆయన తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులు, వివద్ధ విభాగాల హెచ్ఓడిలు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా కింద రూ.2లక్షలు అందజేత



గాలివీడు ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం క్రింద ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పచ్చిపాల రేణుకమ్మ కుటుంబ సభ్యులకు రూ.2 లక్షలు అందజేసినట్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ పి.రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఎగువ గొట్టివీడు గ్రామం గొల్లపల్లి కాలనీకి చెందిన రేణుకమ్మ మార్చ్ 15 వ తేదీన గాలివీడు గేటు నందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.అయితే పీఎం సురక్ష భీమా యోజన పాలసీ ఆమె ఎన్రోల్డ్ చేసుకుని వుండటంతో శనివారం బాధితురాలి భర్త పచ్చిపాల దొరస్వామి నాయుడుకు రూ.2 లక్షలను అందజేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకులో పొదుపు ఖాతా వున్న 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారు లందరూ కేవలం సంవత్సరానికి 20 రూపాయల ప్రీమియం చెల్లించి రూ.2 లక్షలు ప్రమాద భీమా సొమ్మును పొందవచ్చన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

చిన్నమండెం ఆగస్టు 19, ప్రభాతవార్త



మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు గ్రామస్తులతో కలిసి మోడల్ స్కూల్ నుండి బస్టాండ్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో మానవహారం చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీరాములు నాయక్ పలువురు అధికారులు ప్రజలు మానవతా సేవలను కొనియాడారు. చిన్నమండెం బాలుర జిల్లా పరిషత్ పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించడానికి ఆర్వో వాటర్‌కు మానవతా ఆధ్వర్యంలో 5000 రూపాయలు చెక్కును ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీరాములుకు అందజేశారు. మానవతకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. మానవత సమస్త చేస్తున్న సేవలు మండల వ్యాప్తంగా అందరికీ ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ ర్యాలీలో రాయచోటి డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ చిన్నమండెం మానవతా అధ్యక్షుడు జైచంద్రారెడ్డి సభ్యులు చెన్నకృష్ణా రెడ్డి. రమణ, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

